నమస్తే తెలంగాణ
సోమవారం 16 అక్టోబర్ 2023


జనగామ చౌరస్తా : సభ వేదిక వద్ద నినాదాలు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు


జనగామ రూరల్ : సభకు రావాలని ఇంటింటికీ వెళ్లి బొట్టు పెట్టి ఆహ్వానిస్తున్న రేఖ

# ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలి

- గ్రామాల్లో బీఆర్ఎస్ శ్రేణుల విస్తృత ప్రచారం
- సభ సక్సెస్ కోసం ఇంటింటికీ వెళ్లి ఆహ్వానం

జనగామ చౌరస్తా, అక్టోబర్ 15 : నేడు జనగామలో జరిగే సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని కౌన్సిలర్ పగిడిపాటి సుధా సుగుణాకర్‌రాజు కోరారు. ఆదివారం పట్టణ కేంద్రంలోని గీతా నగర్‌లో సభ ప్రాంగణాన్ని కౌన్సిలర్లు సుధా సుగుణాకర్‌రాజు, మల్లవరపు అరవిందరెడ్డి, ముస్త్యాల దయాకర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ సుధా సుగుణాకర్‌రాజు మాట్లాడుతూ దేశంలో పేదల సంక్షేమం కోసం కృషి చేస్తున్న సీఎం కేసీఆర్‌ను మూడోసారి గెలిపించాలని, ప్రజలందరూ భారీ సంఖ్యలో సభకు తరలి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కోఆప్షన్ మెంబర్ మసీఉర్ రెహ్మాన్, బీఆర్ఎస్ పట్టణ నాయకులు బిజ్జాల నవీన్, తుంగ సతీశ్, నారోజు రామేశ్వరాచారి, అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

### సీఎం సభను సక్సెస్ చేయాలి

బచ్చన్నపేట : అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా పల్లా రాజేశ్వర్‌రెడ్డి గెలుపు కోసం ఈ నెల 16 ( నేడు) జనగామ జిల్లా కేంద్రంలో నిర్వహించే సీఎం సభ సక్సెస్ చేయాల్సిన బాధ్యత ప్రతీ కార్యకర్తపై ఉందని మండల ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ అన్నారు. ఆదివారం గ్రామంలో ఇంటింటా తిరిగి సభకు రావాలని కార్యకర్తలను, నాయకులను కోరారు. అనంతరం మాజీ సర్పంచ్ కాంసాని మమతమహేందర్‌రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ మండలం నుంచి పెద్ద ఎత్తున అభిమానులు తరలి వచ్చి మేమున్నాం మీకు అని కేసీఆర్‌కు భరోసా కల్పించాలన్నారు. ముఖ్యంగా జనగామ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. ఇందుకు గాను సభకు వెల్లేందుకు ఆర్టీసీ బస్సులతో పాటు ప్రైవేటు వాహనాలను సమకూర్చుతున్నామని అన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ బాలచందర్, బీఆర్ఎస్ నాయకులు మామిడి అయిలయ్య తదితరులు పాల్గొన్నారు.


బచ్చన్నపేట : సమావేశంలో మాట్లాడుతున్న ఫిరోజ్

### బొట్టుపెట్టి కేసీఆర్ సభకు ఆహ్వానం

జనగామ రూరల్ : అవ్వ, తాత, అమ్మ, అక్క, అన్న, తమ్ముడు, చెల్లెలు నేడు జరిగే సీఎం కేసీఆర్ సభకు ప్రతి ఒక్కరూ చిన్న, పెద్దతేడా లేకుండా తరలి రావాలని ఇంటింటికీ తిరిగి అందరికీ బొట్టుపెట్టి సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండల మహిళా విభాగం అధ్యక్షురాలు చినబోయిన రేఖ కోరారు. ఆదివారం మండలంలోని పెంబర్తి గ్రామంలో వార్డుల్లో తిరుగుతూ నేడు జరిగే సీఎం కేసీఆర్ బహిరంగ సభకు వేలాదిగా తరలి రావాలన్నారు. ప్రతి గడపకూ కేసీఆర్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు అందుతున్నాయని మన కోసం వస్తున్న కేసీఆర్ సభకు మనవంతు పాత్ర ఉండాలన్నారు. మనందరం కలిసి సీఎం కేసీఆర్ సభను విజయవంతం చేయాలని మన అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డికి అధిక మెజార్టీ అందించేందుకు కృషి చేయాలన్నారు. మరోసారి బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకువస్తే మనకు భవిష్యత్ ఉంటుందన్నారు. మండలంలోని ప్రతి మహిళ కార్యకర్తలు తప్పకుండా సభకు హాజరు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు తదితరులు పాల్గొన్నారు.


దుర్గామాత విగ్రహాలకు గాను విరాళం అందిస్తున్న కొండి వెంకట్‌రెడ్డి

## దుర్గామాత విగ్రహాలకు విరాళం

బచ్చన్నపేట, అక్టోబర్ 15 : మండల కేంద్రంలో మూడు చోట్ల ఏర్పాటు చేసే దుర్గామాత విగ్రహాలను కేబీఆర్ ఫౌండేషన్ చైర్మన్, బీఆర్ఎస్ నేత కొండి వెంకట్‌రెడ్డి విరాళం అందించారు. ఒక్కో విగ్రహానికి రూ. 50 వేల చొప్పున రూ. 1.50 లక్షలను ఆదివారం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్తులకు అండగా నిలుస్తామన్నారు. ఆపదలో ఉన్న పేదలకు తనవంతుగా సాయం అందిస్తామన్నారు. గతంలో గ్రామంలోని అన్ని వీధుల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించామన్నారు. అంతే కాకుండా దుర్గామాత ఆలయం చుట్టూ సీసీ రోడ్డు, బొడ్రాయి వద్ద ఫెన్సింగ్ వంటి ఎన్నో పనులు చేశామన్నారు. ఆయన వెంట ఆర్బీఎస్ కోఆర్డినేటర్ బొమ్మెన ఆంజనేయులు గౌడ్, యూత్ నేతలు పాల్గొన్నారు.

# ఘనంగా దేవీ నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

జనగామ చౌరస్తా, అక్టోబర్ 15 : జనగామలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద 43వ సారి దేవీ నవరాత్రి ఉత్సవాలు ఆదివారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ప్రధాన అర్చకుడు అప్పయ్య శాస్త్రి ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ప్రతిరోజూ ప్రత్యేక పూజ, అన్నదానం నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. మున్సిపల్ చైర్‌పర్సన్ జమునా లింగయ్య, స్థానిక కౌన్సిలర్ కల్యాణీ మల్లారెడ్డి, మర్యాల లక్ష్మణ్, డాక్టర్ గంగిశెట్టి ప్రమోద్ కుమార్, రవీందర్, సుధాకర్, శ్రీనివాస్, కేశవరెడ్డి, వెంకట రమణ, నర్సయ్య, ప్రకాశ్, శ్రీనివాస్, మురళి, చంద్రం, ప్రసాద్, కంటాధర్, విజయ్ కుమార్, రమేశ్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

### పెంబర్తిలో..

జనగామ రూరల్ : మండలంలోని పెంబర్తి గ్రామంలోని కనకదుర్గమ్మ ఆలయంలో దేవీ నవరాత్రోత్సవాలు ప్రారంభమయ్యాయి. సర్పంచ్ అంబాల ఆంజనేయులు గౌడ్–కవిత దంపతులు ప్రత్యేక పూజలు చేసి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

### చండీపీఠం ఆధ్వర్యంలో..

దేవరుప్పుల : మండల కేంద్రంలోని చండీపీఠంలో దేవీ శరన్నవరాత్రోత్సవాలను నిర్వహిస్తున్నట్లు పీఠాధిపతి అవసరాల ప్రసాదశర్మ తెలిపారు. మండల కేంద్రంలోని పీఠంలో ఆదివారం ఆయన మాట్లాడుతూ వాసవీ కన్యకాపరమేశ్వరీ దేవాలయంలో చండీదేవతను శైలపుత్రి, వాసవి దేవతను దుర్గాదేవిగా అలంకరించడం జరిగిందన్నారు. అలాగే 54 మంది భక్తులు చండీదేవి మాలను ధరించినట్లు తెలిపారు. అనంతరం అన్నదానం వితరణ చేసినట్లు ప్రసాదశర్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో బుక్క శ్రీధర్, భరద్వాజశాస్త్రి, భక్తులు పాల్గొన్నారు.


జనగామ చౌరస్తా : పూజలో పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్ జమున


పెంబర్తి ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు


సమావేశంలో మాట్లాడుతున్న జగన్మోహన్‌రెడ్డి

## సీఎం కేసీఆర్ సభను జయప్రదం చేయాలి

తరిగొప్పుల, అక్టోబర్ 15 : జనగామలోని నేటి సీఎం కేసీఆర్ సభను జయప్రదం చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పింగిళి జగన్మోహన్ రెడ్డి, ఎంపీపీ హరితా సుదర్శన్, జడ్పీటీసీ పద్మజా వెంకట్‌రెడ్డి, అధికార ప్రతినిధి చిలువేరు లింగం, సమన్వయకర్త జొన్నగాని కిష్టయ్య కోరారు. ఆదివారం మండలంలోని పోతారంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడారు. ప్రతి ఊరి నుంచి కార్యకర్తలు, నాయకులు భారీ సంఖ్యలో తరలిరావాలని కోరారు. జనగామ అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి గెలుపే లక్ష్యంగా పని చేయాలని పిలుపు ఇచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు జార్జిరెడ్డి, రైతు సమన్వయ కర్త జూంలాల్ నాయక్, ఏఎంసీ డైరెక్టర్ వంగ రామరాజు, పీఏసీఎస్ డైరెక్టర్ అర్జుల సుధాకర్‌రెడ్డి, మండల యువజన అధ్యక్షుడు మల్యాల సుధీర్, నాయకులు వంగ భీమయ్య, రాజేశ్వర్‌గౌడ్, కుర్ర మల్లయ్య, పోగాకుల రవి, బుస్సా యాదగిరి, ఏడెల్లి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ మాటపై మాకు నమ్మకం ఉంది..



స్టేషన్ ఘన్‌పూర్, అక్టోబర్ 15 : కేసీఆర్ మాట ఇచ్చిండంటే తప్పే వ్యక్తి కాదు. మాకు ఇప్పుడు ఇచ్చే పింఛన్ పెంచుతామని కేసీఆర్ చెప్పడం చాలా సంతోషంగా ఉంది. ఇప్పటి వరకు ఇస్తున్న పింఛన్ నా కుటుంబానికి ఎంతో ఉపయోగపడుతున్నాయ్.. ప్రతి నెల మాకు క్రమం తప్పకుండా ఆర్థికంగా ఆదుకుంటూ మా ప్రాణాలను నిలుపుతున్న కేసీఆర్ సార్‌కు అండగా ఉంటాం. వచ్చే ఎన్నికల్లో కేసీఆర్ సార్ గెలిచి మళ్లీ సీఎం కావాలే.

– అమరాజు గట్టయ్య, ఆసరా పింఛన్ లబ్ధిదారుడు

## దివ్యాంగులను గుర్తించింది సీఎం కేసీఆరే..



కొడకండ్ల : దివ్యాంగులను గుర్తించిన సీఎం కేసీఆరే.. గత సర్కార్లు మమ్ములను పట్టించుకోలే. ఇంత పింఛన్ కూడా ఇయ్యలే. ఇప్పుడు మళ్లీ పింఛన్ పెంచుతామనడం మాకు సంతోషంగా ఉంది. మేము కేసీఆర్ సార్‌కు ఎప్పటికి రుణపడి ఉంటాం. ఇంతలా జనాలను అర్థం చేసుకున్న నాయకుడు ఎవరూ లేరు. మాకే కాదు రాష్ట్రంలో అందరూ ఈ మేనిఫేస్టోతో చానా సంతోషంగా ఉంటరు. మళ్లా కేసీఆర్ సారే వస్తడు.

– మాలోత్ శంకర్, దివ్యాంగుడు, కడగుట్టతండా

## కేసీఆర్ సారు.. మా గోస విన్నడు..



కొడకండ్ల : కేసీఆర్ సారు మా గోస విన్నడు.. అప్పట్ల కేంద్ర సర్కారు గ్యాస్ బండ ధరలు పెంచుతుంటే, ఇగ తగ్గవు, రానురాను ఇంకా పెరుగుతాయి కావచ్చు అనుకున్నం.. కానీ ఇయ్యాల కేసీఆర్ సారు టీవీలా గ్యాస్ ధర తగ్గిస్తామని చెప్తుంటే మా పాణం లేసొచ్చింది. ఎట్లయిన కేసీఆర్ సారే గెలుస్తడు.. గ్యాస్ బండ ధరలు తగ్గుతయి.. కేంద్రంల కూడా కేసీఆర్ వస్తే బాగుండు, మా లెక్కనే ఆడబిడ్డలందరూ సంతోషంగా ఉంటరు.

చిత్తలూరి యాదమ్మ, నర్సింగాపురం, గృహిణి

## మేనిఫెస్టో ప్రకటనతో
## బీఆర్ఎస్ విజయం ఖాయమైంది



పాలకుర్తి : సీఎం కేసీఆర్ ఈ రోజు ప్రకటించిన మేనిఫెస్టోతో బీఆర్ఎస్ విజయం ఖాయమైంది. ఈ మేనిఫెస్టోతో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరగనుంది. సబ్బండ వర్గాల సంక్షేమం దిశగా సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారు. రాష్ట్ర ప్రజలకు ఈ మేనిఫెస్టో భరోసాగా నిలుస్తది. రైతులు, గృహిణులు, యువత, మహిళలకు ప్రతి ఒక్కరికి మ్యానిఫెస్టోలో సముచిత స్థానం కల్పించారు. ఆరోగ్య శ్రీ పరిమితిని రూ.15లక్షలు, రైతు బంధు రూ.16 వేలకు పెంచడం ఆనందంగా ఉంది. వీటిపై అన్ని వర్గాల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. బీఆర్ఎస్ మేనిఫెస్టోను గడప గడపకూ తీసుకెళ్తాం.

నల్లా నాగిరెడ్డి, ఎంపీపీ పాలకుర్తి